జిల్లా కేంద్రంలో చికెన్ ఎగ్ మేళా

చికెన్ ఎగ్ మేళాలో పాల్గొన్న ప్రజలు

నాగర్‌క ర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 24 : జిల్లా కేంద్రంలోని శ్రీపురం చౌరస్తా వద్ద చికెన్ ఎగ్ మేళా కార్యక్రమాన్ని సోమవారం నిర్వ హిం చారు. ఫ్రీగా చికెన్ ఎగ్, స్నాక్స్‌ను నిర్వా హ కులు ఏర్పాటు చేయడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ చికెన్ ఎగ్ మేళాలో పాల్గొన్నారు. సాయంత్రం 6గంటల వరకు చికెన్ ఎగ్ స్నాక్స్ ప్రజలకు నిర్వాహకులు అందించారు.

మెడల్ సాధించిన విద్యార్థికి ఘన సన్మానం

విద్యార్థినిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉప్పునుంతల, ఫిబ్రవరి 24 : వికారా బా ద్‌లో జరి గిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో 34వ సబ్ జూనియర్ బాలుర విభా గంలో మండలంలోని వెల్టూర్ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి అఖిల్ సిల్వర్ మెడల్ సాధించా రని హెచ్‌ఎం రవిశేఖర్ తెలిపారు. మెడల్ సాధించిన విద్యార్థిని సోమవారం ఉపా ధ్యా యులు, కబడ్డీ అసో సియేషన్ జిల్లా అధ్య క్షుడు జనార్దన్ రెడ్డి, ఉపాధ్య క్షుడు శ్రీనివాసులు, జిల్లా ఆర్గనైజ్ సెక్రటరీ రమేశ్ తదితరులు ఘనంగా సన్మానించారు.

ఐనోల్‌లో డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలు

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

అచ్చం పేట రూరల్, ఫిబ్రవరి 24 : మండ లంలోని ఐనోల్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీ ఎఫ్ డివిజన్‌స్థాయి వాలీబాల్ పోటీలు సోమ వారం నిర్వహించారని జీహె చ్‌ఎం బాలస్వా మి తెలిపారు. ఆరుజట్ల మధ్య పోటీలు నిర్వ హిం చగా పదర జెడ్పీ ఉన్నత పాఠశాల మొద టిస్థానం, ఐనోల్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించి ప్రతిభను చాటారని జీహె చ్ ఎం బాలస్వామి తెలిపారు. అనంతరం ము గింపు సమావేశంలో గెలు పొందిన జట్లకు బ హుమ తులు ప్రదానం చేసినట్లు ఆయన తెలి పారు. ఈ కార్య క్రమంలో జీహె చ్‌ఎంలు శ్రీని వా స్‌రెడ్డి, అర్జునయ్య, గోపాల్, శ్రీనివాస మూర్తి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పాండు, పీడీ సూర్యనారాయణ, ఉపాధ్యా యులు శ్రీనివా స్‌గౌడ్, నాగరాజు, రాములు, బలరాం, నా ను, తుకారాం, రవి పాల్గొన్నారు.

అండగా నిలిచిన స్నేహితులు..

ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

వెల్దండ, ఫిబ్రవరి 24 : మండల కేంద్రా నికి చెందిన బస్సమోని శ్రీనువాసులు ఇటీవ ల అనా రోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆ యన చిన్ననాటి స్నేహితులు మృతుడి కుటుంబానికి అండగా నిలిచారు. కుటుం బాన్ని పరామర్శించి సంతాపం ప్రక టించారు. అందరూ కలిసి పోగుచేసిన రూ. 30వేలు నగదు ఆర్థికసాయాన్ని కుటుంబ సభ్యులకు అంద జేశా రు. ఈ కార్యక్రమంలో శ్రీనివా స్, మల్లికార్జున్, కృష్ణారెడ్డి, అ ల్వాల్‌రెడ్డి, పాండు, అంతయ్య, మణిపాల్ రెడ్డి,శేఖర్, వెంకటేశ్వర్, కుమార్ తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

నాగర్‌క ర్నూల్ టౌన్, ఫిబ్రవరి 24 : జర్న లిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీయూడ బ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపా ధ్య క్షుడు కృ ష్ణ డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ద గ్గర జర్నలిస్టులు సోమవారం నిరసన వ్యక్తం చేస్తూ తమ డిమాండ్లతో కూడిన విన తిపత్రా న్ని ప్రజావా ణిలోని డీఆర్ వోకు జర్నలిస్ట్ నే తలు అందజేశారు. కార్యక్రమంలో టీడ బ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్య క్షుడు రామచంద్రయ్య, ప్ర ధాన కార్యదర్శి శ్రీను, జాతీయ కౌన్సిల్ స భ్యులు భాస్కర్, వివిధ ప్రాంతాల నుంచి వ చ్చిన జర్నలిస్టులు మల్లికార్జున్, గోవింద్, సు రేందర్, ప్రచార కార్యదర్శి పరమేశ్, భాను ప్ర కాశ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ గ్రంథాలయ భూమిని కాపాడండి

అధికారికి ఫిర్యాదు చేస్తున్న పెద్దపల్లి గ్రామస్తులు

నాగర్‌క ర్నూల్ రూరల్, ఫిబ్రవరి 24 : జి ల్లాలోని తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రా మంలో గ్రంథాలయానికి కేటాయించిన ప్ర భుత్వ భూమిని ఆక్ర మించి ఇంటి నిర్మాణం చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసు కోవా లని పెద్దపల్లి గ్రామస్తులు సోమవారం ప్రజా వా ణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 2021 అక్టోబరు 22న గ్రామ సర్పంచ్ అన సూయ మ్మ, సెక్రటరీ, వార్డుసభ్యులు, గ్రామస్తుల స మక్షంలో పెద్దపల్లి శివారు సర్వే నెంబరు 500/0-11లో గ్రంథాలయ నిర్మాణ కోసం తీర్మానించామని తెలిపారు.

ఆ స్థలంలో నుగ్గుల సురేశ్, మరి కొంత మంది దౌర్జన్యంగా ఇంటి నిర్మాణాల కోసం పిల్లర్ గుంతలు తీశారు. గ్రామస్తులు అభ్య ర్థించిన లెక్కచేయడం లేదన్నారు.

నుగ్గుల సురేశ్‌పై క్రిమినల్‌కేసు పెట్టి చట్ట రీత్యా చర్యలు తీసు కోవాలని గ్రంథాలయ భూమిని కాపాడాలని ఈ సందర్భంగా గ్రామస్తులు కోరారు.

జీవశాస్త్రం ప్రతిభా పరీక్షలో రెండో ర్యాంకు

విద్యార్థి నిహారికకు అవార్డు ప్రధానం చేస్తున్న గురుకులాల డైరెక్టర్ రమణకుమార్

వంగూరు, ఫిబ్రవరి 24 : రాష్ట్రస్థాయిలో జీవశాస్త్రం ప్రతిభ పరీక్షలో మండలంలోని పొల్కంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన నిహారిక ద్వితీయ స్థానంలో నిలిచిం దని హెచ్‌ఎం సురేశ్ సోమవారం తెలి పారు.10వతరగతి చదువుతున్న వి ద్యార్థిని తల్లిదండ్రులు గ్రామంలో కూలీలుగా పని చేస్తున్నారు. గురుకులాల డైరెక్టర్ రమ ణకు మార్, టీబీఎ స్టేఫ్ గౌరవ అధ్య క్షుడు ప్రభా కర్‌లు అవార్డును ప్రధానం చేశారు.

దీంతో ఎంఈవో మురళీ మోహనచారి, హెచ్‌ఎం సురేశ్, గైడ్ టీచర్ శివానం దాచారి, గ్రామస్తులు విద్యార్థిని తదితరులు అభినం దించారు.

అక్రమ డిప్యూటేషన్లను ఆపాలి

- **ప్రజావాణిలో ఏవోకు వినతి**

కలెక్టర్ ఏవోకు వినతి పత్రం అందజేస్తున్న స్వేరోస్ నాయకులు

నాగర్‌క ర్నూల్ రూరల్, ఫిబ్రవరి 24 : జిల్లాలో డి ప్యూ టేషన్ పేరుతో కొనసా గుతున్న అక్రమ బదిలీలను వెంటనే నిలిపివేయాలని జిల్లా స్వేరోస్ యూనియన్ ఆ ధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఏవోకు వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకెళ్తే తెలకపల్లి మం డలంలో కొద్ది రోజుల కిందట పంచాయతీ కార్యదర్శు ల ను డిప్యూ టేషన్ పేరుతో బదిలీ చేయడం సరైన విధానం కాదని జిల్లా స్వేరోస్ యూనియన్ నాయకులు వారం రోజుల క్రితమే తెలకపల్లి ఎంపీడీవోకు ఫిర్యాదు చేశామన్నారు. మండల కార్యాలయం నుంచి తిరిగి ఎలాంటి స్పందన రాక పోవడంతో సోమవారం కలెక్టర్ కార్యాల యం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి శివ శంకర్ మాట్లాడుతూ.. మండలంలోని 12 మంది పంచాయతీ కార్యదర్శులను ఒకేసారి డిప్యూటేషన్ పేరుతో ఇతర గ్రామాలకు బదిలీ చేయడంపై ప్రజల్లో పలు అనుమా నాలు వ్య క్తమవుతున్నాయని తెలిపారు. తెలకపల్లి నుంచి రెండు నెలల క్రితమే సాధారణ బదిలీపై వెళ్లిన ఓ పంచాయతీ అధికారి డిప్యూ టేషన్‌పై మళ్లీ తెలకపల్లి మండలానికే ఎలా రాగలిగారనీ పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీని వెనకాల పెద్ద రాజ కీయ కుట్రనే దాగి ఉం దని ప్రజలు అనుమానిస్తున్నారు. డిప్యూ టేష న్‌పై వచ్చిన సదరు అధికారి మండలంలో ఉన్న 12మంది పంచాయతీ కార్యదర్శులను వెంటనే ఇతర గ్రామాలకు బదిలీ చేశారు. ఎందుకంటే రాబోయే స్థానిక సంస్థలెన్నికలను ఏకగ్రీవం చేయాలనే ఉద్దేశం తోనే స్థానిక ఎమ్మెల్యేనే ఇ లా బదిలీలు చేయిస్తున్నారని పలు వురు అనుకుం టున్నారన్నారు. ఈ విషయం గురించి కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ ధర్మరాజు, సో షల్ మీడియా ఇన్‌చార్జి సంప త్‌కుమార్, మండల ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, వంగూరు మండల అధ్య క్షుడు కా శన్న, శంకర్, రామకృష్ణ పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 24 : ప్రజలకు మెరు గైన వైద్యం అందించాలని ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రఘు అ న్నారు. ఈ సందర్భంగా తెలంగాణ నర్సింగ్ ఆఫీ సర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను వారు ఆవిష్క రించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హాస్పి టల్‌కు వచ్చే రోగులకు మెరు గైన వైద్యం అందించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎం వోలు డాక్టర్ దశరథ్, డాక్టర్ ప్రశాంత్, నర్సింగ్ సూపరింటెండెంట్‌లు సద్గుణ, వేదవతి, యూని యన్ ప్రెసిడెంట్ జానకిదేవి, జనరల్ సెక్రటరీ ఆనంద్, జోన్7 ప్రెసిడెంట్ మన్మోహన్ రెడ్డి ట్రెజ రర్ శాంతకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మరి యమ్మ, వైస్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

రైతు భరోసా చెల్లించాలి

కొల్లా పుర్, ఫిబ్రవరి 24: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. రైతులందరికీ రై తుభరోసా చెల్లించాలని రైతు సంఘం మండల కా ర్యదర్శి బాలపీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరు లతో మాట్లా డారు.. యాసంగి పంటలను సాగు చే సుకునే చాలామంది రైతులకు రైతు భరోసా వేయ లేదన్నారు. రైతు భరోసా ఎందుకు వేయడం లేదో సమా ధానం చెప్పాలన్నారు.

నేడు సామాజిక తనిఖీపై ప్రజావేదిక

అమ్రాబాద్, ఫిబ్రవరి 24 : ఉపాధిహామీ చట్టం కింద మండలంలో జరిగిన పనులపై 14వ సామా జిక తనిఖీపై ప్రజావేదికను మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవర ణలో ఎంపీడీవో జగదీశ్వర్ అధ్య క్షతన నిర్వ హిం చనున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమా వేశంలో 14వసామాజిక తనిఖీ 01/04/2023 నుంచి 31/3/2024 వరకు మండలంలో జరి గిన, నిర్వహించిన పనుల గురించి సామాజిక తనిఖీ బృందాలు తనిఖీ నిర్వహించి తుదినివేదిక లను అంద జేస్తారన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 24 : విద్యార్థులకు నా ణ్య మైన భోజనాన్ని అందించాలని ఏబీవీపీ నాయ కులు కోరారు. సోమవారం మండలంలోని మారే పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మం డల కన్వీనర్ వెంకటేశ్ మాట్లాడుతూ.. విద్యార్థు లకు మెనూప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు సరిగ్గా లేవని, వాటిని వెంటనే నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో నా యకులు అక్షయ, శ్రీను, యువరాజ్, నవీన్, మహేశ్, చింటు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 24 : మండలంలోని మరికల్ గ్రామంలో నర్సరీని ఎంపీడీవో లక్ష్మీదేవి సోమవారం పరిశీలించారు. గ్రామానికి అవసరమై న మొక్కలను పెంచాలని, మొక్కలు వందశాతం బతికేలా జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. ప్రస్తుతం ఎండలు పెరు గుతున్నాయని, ప్రతిరోజూ నీటిని అందించాలని, బ్యాగ్‌లలో మొక్కలు ఎండిపోతే వాటి స్థానంలో కొత్తవి నాటాలన్నారు. బ్యాగ్‌ఫిల్లిం గ్ పూర్తి అయిన వాటితో విత్తనాలు నాటాలని సూ చించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి, ఈ జీఎస్ సిబ్బంది ఉన్నారు.

విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం సభ్యులు

- **డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య**

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 24 : విద్యారంగానికి 20% నిధులు కేటా యించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడ రేషన్ రాష్ట్ర అధ్య క్షుడు సోమయ్య అన్నారు. సోమవా రం అచ్చం పేట పట్ట ణంలోని లోటస్ బంకెట్‌హాల్‌లో ఏ ర్పాటు చేసిన విద్యాసదస్సు, రామా జుల్లికి చెందిన తి రుపతయ్య ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్ ఉద్యోగ విరమ ణలో ఆ యన పాల్గొని మాట్లా డారు. సమాజంలో విద్య పేద ధ నిక తేడా లేకుండా ప్రజలందరికీ సమానమైన విద్య అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో వస్తున్న మార్పులను గమనిస్తూ శాస్త్రీయ దృ క్పతం కలి గిన విద్యను ఉపాధ్యా యులు బోధించాలని సూచించారు. ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా సంక్షో భంలోకి వెళ్లి పోయిందని, ప్రభుత్వ విద్యను బలో పేతం చేసు కోవడంలో ప్రజలు, ఉపాధ్యా యులు ముందుకు వచ్చి ప్రజాస్వామ్య విద్య కోసం పోరాటం చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగా రెడ్డిమాట్లాడు తూ.. ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టిం చుకొని విద్యకు 20శాతం నిధులు కేటా యించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. ఉ పా ధ్యాయ సమస్యలు చాలా కాలం గా పెం డిం గ్‌లో ఉన్నాయని, సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యా యుల పెండింగ్ బిల్లులు వెంటనే రిలీజ్ చేయా లని ప్రభుత్వాన్ని కోరారు. అదేవి ధంగా నూతన జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకించాలని ఎన్‌ఈపీ 20 20 కార్పోరేటీకరణ, కాషాయకర ణను, ముం దుకు తీసు కొస్తుందదన్నారు. ఈ విద్యా విధానంలో పేద ప్రజ లకు, విద్యార్థులకు విద్య అందకుండా పోతుందని, ఈ అసమానతలు కలి గిన సమాజంలో విద్య ద్వారానే సమాన త్వాన్ని సాధించాలని కాబట్టి విద్య అనేది అంద రికి అందుబా టులోకి తీసుకురావాలని, కానీ నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఎన్‌ఈపి 20 20 సమాజం కోసం కాక మార్కెట్ కోసం అన్నట్లు ఉందని నూతన జాతీయ విద్యావి ధానం విద్యను పేదప్రజలకు అందనిద్రా క్షగా చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేశ్‌కుమార్, జక్కా రామస్వామి, శ్రీశైలం, ఎంఎన్ కిష్టప్ప, వెంక టరాములు, లక్ష్మణ్‌నాయక్, ప్రభాకర్ శాస్త్రి, ఉదయ్‌కిరణ్, ఆదిత్య, వెంక టేశ్వర్లు, చంద్రా రెడ్డి, యాద గిరిరావు, ప్రభాకర్‌రావు, కె నరసిం హులు, డీటీ ఎఫ్ కార్యకర్తలు, బాధ్యుడు డీటీ నాయక్ పాల్గొన్నారు.

క్రీడలతోనే భవిష్యత్

ఊర్కొండ, ఫిబ్రవరి 24 : క్రీడలతోనే మంచి భవి ష్యత్ ఉంటుందని కబడ్డీ అసో సియేషన్ జిల్లా ఆధ్యక్షు డు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం మం డల కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ.. వికారాబా ద్‌లో నిర్వహించిన 34 రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబ డ్డీపా టీలో జిల్లాజట్టు ద్వితీయ స్థానంలో నిలవడం జల్లాకే గ ర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్యా గౌడ్ ఉపా ధ్య క్షుడు శ్రీనువాసులు, రమేశ్, సభ్యులు మో హన్, డాకూనా యక్, కోచ్ గణేశ్ పాల్గొన్నారు.

పప్పు దినుసులకు ప్రాధాన్యత ఇవ్వాలి

బిజినేపల్లి, ఫిబ్రవరి 24 : రైతులు పప్పుదినుసుల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండ లంలోని పాలెం గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ సమ్మాన్ నిధి 19వ విడ త నిధుల కార్యక్రమాన్ని రైతులకు అవగా హన కా ర్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసా యాధికారి చంద్ర శేఖర్, ఉమా శంకర్, వాసు ఉన్నారు.

కూరగాయలు నాణ్యతగా ఉండాలి

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 24: విద్యార్థులకు మధ్యాహ్న భో జన వంటకాలల్లో వాడే కూరగాయాలు నాణ్యతగా ఉండే విధ ంగా చూసు కోవాలని ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెన్న చెర్లలో ప్రభుత్వ పాఠశాలను, కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. వంటశాలలు కూడా శుభ్రంగా ఉండే విధంగా చూసు కో వాలన్నారు. అపార్‌ఐడీపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

బాధితులకు న్యాయం చేస్తామని తాసీల్దార్ హామీ

బాధితులతో మాట్లాడుతున్న తాసీల్దార్ సునీత

- **14 రోజులు దీక్షలు చేసిన బాధితులు**

చార కొండ, ఫిబ్రవరి 24 : కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చారకొండ-మ ర్రిపల్లి వ రకు రెండు కిలో మీటర్ల మేరకు చేపడుతున్న బైపాస్ రో డ్డులో ఇండ్లు కోల్పోయిన బాధితుల దీక్షలు 14 రోజుకు చేరాయి. సోమవారం బాధితులతో కలిసి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వ తాలు తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ సునీత, డీటీ విద్యా ధర్ రెడ్డితో చర్చలు జరిపా రు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ.. బైపాస్ లో ఇండ్లు కోల్పోయిన 29మంది బాధితులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా ఉన్నాతా ధికారుల దృ ష్టికి తీసుకెళ్లి త్వరలోనే ఇంటి స్థలంతో పాటు ఇండ్లు ని ర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వ తాలు మాట్లాడుతూ.. బాధి తులకు 20 రోజుల్లోనే ఇండ్ల స్థలాలు ఇస్తామని తాసీల్దా ర్ హామీ ఇచ్చారని దీంతో తాత్కాలికంగా దీక్షలు విర మించామన్నారు. గతంలో బాధితులకు సర్వే నెం 80 లో 155 చదరపు గజాల ఇంటి స్థలంకు సంబంధించిన సర్టిఫికెట్ ఇచ్చారని పొజిషన్ చూపించాలని కోరుతూ ఎంపీవో వెంక టేశ్‌కు కలిసి విన తిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నేతలు ఆంజనేయులు, ఆంజ నేయులు, బాలస్వామి, బాల్‌రెడ్డి, సీపీఐ జిల్లా నేతలు శ్రీనివాసులు, పరశురాములు, నాయకులు వెం కటయ్య, కిషోర్, వెంకటేశ్వర్లు, బాధితులు రాజు, అశో క్‌రెడ్డి, వెంకటమ్మ, బాల్‌నారి, అన సూయమ్మ, రాము లమ్మ, సుమతమ్మ, లాలమ్మ, కిరణ్ పాల్గొన్నారు.

శ్రీశైలం భక్త జనసంద్రం

- **లక్షలాదిగా తరలివస్తున్న పాదచారులు శివస్వాములు**
- **వసతుల కల్పనకు సిబ్బంది ఇబ్బందులు ..**
- **అవస్థలు పడుతున్న యాత్రికులు**



పాతాళగంగ వద్ద శివస్వాములు



గ్రామోత్సవంలో విహరిస్తున్న భ్రామరి, మల్లికార్జునుడు

శ్రీశైలం, ఫిబ్రవరి 24 - శ్రీశైలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు వేలాది మంది భక్తులు ఒక్కసారిగా తరలి రావడంతో జనసంద్రంగా మారింది. మహాశివ రాత్రి పర్వదినాన మల్లన్న దంపతులను దర్శిం చుకునేం దుకు వివిధ ప్రాంతాల నుండి కాలినడకతో వచ్చేవారి తోపాటు వాహనాలు ఆర్టీసీ బస్సుల్లో వస్తున్న వారి సంఖ్య లక్షకు పైగానే చేరుకుంది. సోమవారం తెల్లవా రుజాము నుండి స్వామి అమ్మవార్ల దర్శనాలు చేసుకుని మొక్కులు తీర్చుకునేందుకు బారులుదీరు తున్నారు. వీఐపీ దర్శనాల కోసం క్యూలైన్లను నిలి పివేయడం వల్ల సామాన్య భక్తు లకు అలంకార దర్శనాల కోసం గంటల తరబడి కంపార్ట్‌మెం ట్ లలో వేచి ఉండాల్సి వస్తుందని యాత్రికులు వాపో యారు. అంతేకాక కాలినడకతో వచ్చిన యాత్రికులకు మౌలిక వసతులు అర కొరగానే ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడవలసి వచ్చిందని పాదచారులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ పుట్‌పా త్‌లు, రోడ్లు, డివైడర్లపై నిద్రలు చేస్తున్నారు. మరో వైపు సెల్‌టవర్స్ పూర్తిగా విఫలమవ్వ డంతో యాత్రికులు సమాచారంతో పాటు అధికారులు కూడా అవస్థలు పడు తున్నారు.

పుష్పపల్లకిలో..

వైభవంగా జరు గుతున్నాయి. ఆర వ రోజు సోమవారం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లు పుష్ప పల్ల కిలో భక్తులకు దర్శన మిచ్చారు. భక్త శోభితమై ఇల కైలాసాన్ని తల పిం చింది. భ్రామరి సమేతుడైన శ్రీశైలేశుడు సర్వాలంకరణ భూషితుడై పుష్పపల్ల కిలో విహరించారు.

11 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో ఆరవ రోజు సోమవారం ఉదయం శ్రీ భ్రమరాంబ మల్లికా ర్జున స్వామిఅమ్మవార్లకు నవాహ్నిక దీక్షతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించినట్లు ఈవో శ్రీనివాస రావు తెలి పారు.

నేడు గజ వాహనంపై శ్రీశైల ఆది దంపతులు..

శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు మంగ ళవారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివా ర్లకు శాస్త్రోక్త పూజలు నిర్వ హించి సాయంత్రం గజ వాహనంపై గ్రామోత్సవంలో భక్తులకు దర్శన మివ్వను న్నారని ఈవో తెలిపారు.

వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

అక్రమ ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లను రద్దు చేయాలి

అచ్చం పేట రూరల్, ఫిబ్రవరి 24 : అక్రమంగా రెవెన్యూ కార్యాలయం నుంచి అక్రమంగా అగ్రకుల పేదలమని ఈడ బ్ల్యూఎస్ సర్టిఫికెట్లు పొందుతున్నారని వారిపై చర్యలు తీసు కోవాలని అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం డివి జన్ అధ్య క్షుడు శ్రీశైలం డిమాండ్ చేశారు. సోమవారం తాసీ ల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి సిబ్బంది ఆంజ నేయులు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఈడబ్ల్యూఎస్ రిజ ర్వేషన్లను అగ్రకుల పేదలకు మాత్రమే వర్తిస్తుందని కాని ధనవంతులు, ఉద్యోగస్థులకు వారి కుటుంబ సభ్యులకు కాదని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు వచ్చిన దర ఖాస్తులను పూర్తిస్థాయిలో విచారణ చేసి జారీ చేయాలని, నిబంధనలున్నా వాటిని పట్టిం చుకోకుండా జారీ చేస్తున్నారని ఆరో పించారు. ఈ కార్యక్ర మంలో ఆనంద్, పర్వతాలు, పరమేశ్వర్, నజీర్, ప్రభాకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 11 ఫిర్యాదులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 24 : జిల్లా కేంద్రంలోని కలె క్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమా నికి 11 ఫిర్యాదులు అందాయని అడిషనల్ ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 11 ఫిర్యాదు దారులు వచ్చారని, ఫిర్యాదు దారులతో అడిషనల్ ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కొని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను పంపించి త్వరితగ తిన పరిష్కరించాలని ఆదేశించారు.

మాంసం విక్రయకేంద్రాలు తనిఖీ చేయాలి

నాగర్‌క ర్నూల్ రూరల్, ఫిబ్రవరి 24 : జిల్లా కేంద్రంలో వె లసిన మటన్ మార్కెట్‌లో గొర్రెమాంసంను గొర్రెపొ ట్టేలు మా ంసంగా చిత్రీకరించి అమ్ముతున్నారని శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా వెటర్నరీ అధికారిని కలిసి వినతిపత్రం అ ంద జేశారు. అలాగే రోడ్డుపక్కన మాంస విక్రయకేంద్రాలు ఉ ండడంతో దుమ్ము ధూళి మాంసంపై చేరిన మాంసాన్ని విక్ర యిస్తున్నారని ఆక్రో శించారు. మాంసం కేంద్రాలు మొత్తం అప రి శుభ్ర కేంద్రాలుగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసి డెంట్ దాసరి నిరంజన్‌యాదవ్, జనరల్ సెక్రటరీ శ్రీనివా సులు, జాయింట్ సెక్రటరీ శంకరయ్య ఉన్నారు.

కుట్టుమిషన్ శిక్షణ

అచ్చం పేట టౌన్, ఫిబ్రవరి 24 : ఉచిత కుట్టు మిషన్ శిక్ష ణను అచ్చం పేట పట్టణంలో రక్షిత మహిళా సొసైటీ ఆధ్వర్యం లో నిర్వహించారు. శిక్షణ 60రో జులు పూర్తి చేసుకుని ముగి ంపు కార్యక్రమాలను నిర్వహించారు. శిక్షణ సమయంలో కుట్టి నటువంటి బట్టలను పట్టణంలోని బాలసదన్‌లో దాదాపు 25 మంది విద్యార్థులకు అంద జేసినట్లు రక్షిత మహిళా సొసైటీ స భ్యులు జయమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవి, భారతి, అంజలి, జ్యోతి, లక్ష్మి, మంగమ్మ, పాల్గొన్నారు.

పల్లెదవాఖానకు ఫ్రిజ్ వితరణ

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 24 : మండలంలోని కోడుపర్తి పల్లె దవాఖానకు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త సురేందర్ రెడ్డి సోమవారం ఫ్రిజ్‌ను అందజేశారు. దవాఖానలో పలు రకాల మందులు, ఇతర వస్తు వులు నిల్వ ఉంచేం దుకు ఫ్రిజ్ లేదని వైద్య సిబ్బంది ఆయన దృష్టికి తేవడంతో రూ.15 వేలకు పైగా విలు వైన ఫ్రిజ్‌ను దవా ఖానకు అంద జేశారు. దవాఖానకు వచ్చేవారికి మంచి వైద్యం అందించాలని కోరారు. ఈ సంద ర్భంగా సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో స్థానిక నాయకులు పరుషరాం, శివుడు, జగన్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షాప్యాడ్లు పంపిణీ

లింగాల, ఫిబ్రవరి 24 : స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం సమాచారం హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్య క్షుడు కొర్ర కిషన్‌నాయ క్ పదో తరగతి విద్యార్థులకు పరీ క్షకు అవసరమయ్యే ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్, రాష్ట్ర కార్యదర్శి యాదగిరి, రాష్ట్ర కోశా ధికారి ఆనంద్, టీఎస్ యూటీ ఎఫ్ ఉప్పునుంతల మండల అధ్యక్షుడు మల్లిఖార్జున్, ఇన్‌చార్జి హెచ్‌ఎం కొండయ్య, ఉపా ధ్యా యులు పాల్గొన్నారు.

10 ద్విచక్ర వాహనాలు సీజ్..

వెల్దండ, ఫిబ్రవరి 24 : సరైన నెంబర్ ప్లేట్లు లేని 10 ద్వి చక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు. సోమవారం సాయంత్రం మండలకేంద్రంలోని జాతీయ రహ దారిపై ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేయగా సరైన నెంబర్లు లేని 10 వాహ నాలు పట్టుబ డ్డాయన్నారు. వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు.

చెరువులో గుర్తు తెలియని మహిళ శవం

నాగర్‌క ర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 24 : జిల్లా కేంద్రంలోని కేస రి సముద్రంలో గుర్తు తెలియని మహిళ శవం కని పించిన ఘ టన సోమవారం వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం... కేసరి సముద్రం చెరు వులోని బతుకమ్మ ఘా ట్ దగ్గర మహిళ శవం తేలాడుతుండడం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మహిళ శవాన్ని బయటి కి వెలి కితీయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి..

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 24 : కల్వకుర్తి మండలం తర్ని కల్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయ పడిన గురప్ప(42) హైదరాబాద్‌లోని ఉస్మానియా దవా ఖా నలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఎస్సై మా ధవ రెడ్డితెలిపినవివరాల ప్రకారం.. ఏపీ కడపకు చెందిన గురప్ప ఆదివారం సాయంత్రం తర్నికల్ గ్రామ సమీపంలో నడు చుకుంటూ వెళ్తుండగా ప్రమాదవశాత్తు కారు ఢీ కొనడం తో తీవ్రగాయాలు కాగా అతడిని కల్వకుర్తి దవాఖానలో చికిత్స అనంతరం మెరు గైన వైద్యంకోసం ఉస్మానియా దవా ఖానాకు తరలించారు. చికిత్సపొందుతూ మృతి చెందాడు. గురప్ప కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై వెల్లడించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో రెండు రోజుల శిక్ష ...

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 24 : డ్రంకెన్‌డ్రైవ్ కేసులో పట్టు బడిన వ్యక్తి గణేష్‌కు వంద రూపాయల జరిమానాతో పా టుగా రెండు రోజుల జైలుశిక్షను కల్వకుర్తి సివిల్ కోర్టు న్యాయ మూర్తి కావ్య విధించినట్లు ఎస్సై మాధవ రెడ్డి సోమవారం తెలి పారు. ఇటీవల కల్వకుర్తి పట్టణంలో పోలీసులు నిర్వ హించిన వాహనాల తని ఖీల్లో కల్వకుర్తి మండలం మార్చాలకు చెందిన గణేష్ డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడగా అతడికి న్యాయమూర్తి రూ.100 జరిమానాతో పాటుగా రెండు రోజుల జైలుశిక్షణ విధించారు.